సాక్షి రంగారెడ్డి

ఆదివారం । 8 । డిసెంబర్ । 2024



నూనె గింజల సాగుతో..

నూనె గింజల సాగుతో అధిక లాభాలు ఉన్నాయని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. 8లో▸



రోడ్డు ప్రమాదంలో..

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. 8లో▸



తప్పుడు ప్రచారం సరికాదు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 8లో▸

న్యూస్‌రీల్

10న ఎస్సీ వర్గీకరణపై కలెక్టరేట్‌లో విచారణ

ఇబ్రహీంపట్నం రూరల్: ఎస్సీ వర్గీకరణపై ఈ నెల 10న ఏకసభ్య కమిషన్ విచారణకు హాజరుకాబోతోందని కలెక్టర్ నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మేడ్చల్, వికారాబాద్, మల్కాజ్‌గిరి పరిధిలో విచారణకు రంగారెడ్డి కలెక్టరేట్‌లో హాజరుకావాలని సూచించారు. ఎస్సీ కులాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో రావాలన్నారు. ఏకసభ్య కమిషన్ సభ్యుడు డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ హాజరుకానున్నట్లు తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

పూడూరు: ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం పూడూరు ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు, 66 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు రాక, భూ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పింఛను మొత్తం పెంచలేదని, రైతుబంధు ఎప్పుడు ఇస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి బీజేపీ తరఫున పోటీ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేశ్ పటేల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మహేందర్‌రెడ్డి తదితరులు

పరిగి: మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశ పెడుతున్నా అందులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధితో పాటు ఆర్థికంగా బలోపేతమవుతారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని పథకాల్లో వారిదే పై చేయిగా ఉండాలనే సూచించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో చోటు.. ఇందిరమ్మ ఇళ్లను సైతం మహిళలకే కేటాయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, ఏపీఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

60 మంది మహిళలకు కుట్టు మెషిన్లు

మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం ఆయన కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కొట్లాడైనా.. నిధులు తెస్తా



‘నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం.. మంజూరైన నిధులను కూడా నా మీద, కేసీఆర్‌పైన కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.. ఇప్పటివరకు ఒక్క పైసా విడుదల చేయలేదు.. చారానా కోడికి బారానా మసాలా అన్నట్లుంది ప్రభుత్వం తీరు.. ఏడాదిలో వారు చేసిందేమీ లేదు.. ప్రజలకు ఇచ్చిన హామీలను శక్తివంచన లేకుండా అమలు చేసేందుకు కృషి చేస్తా.. అందుకోసం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రభుత్వంతో కొట్లాడైనా నిధులు తెస్తా’ అంటున్నారు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి. ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో ‘సాక్షి’తో ముచ్చటించారు.

– మహేశ్వరం

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- అందుకోసం అసెంబ్లీలో గళమెత్తుతూనే ఉంటా
- పెండింగ్ పనులు పూర్తి చేసి తీరుతా
- వచ్చే నాలుగేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తా
- ‘సాక్షి’తో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

ప్రశ్న: ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం రావడంపై ఎలా ఫీలవుతున్నారు?

జవాబు: మహేశ్వరం ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం ఇచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఏడాది పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు. చారానా కోడికి బారానా మసాలా అన్నట్లు ఉంది ప్రభుత్వం తీరు.

ప్రశ్న: ఈ ఏడాది నియోజకవర్గానికి ఎన్ని నిధులు వచ్చాయి?

జవాబు: నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఎమ్మెల్యే నిధులు మంజూరు కాలేదు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి రోడ్ల నిర్మాణానికి కేవలం రూ.17కోట్లు తప్ప ఒక్క పైసా రాలేదు. గత ప్రభుత్వంలో మంజూరై, కొనసాగుతున్న అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశా.

ప్రశ్న: మన్సాన్‌పల్లి, మల్లాపూర్, కందుకూరులో కుల సంఘాలకు ఇచ్చిన స్థలాలు, ఆత్మ గౌరవ భవనాల మాటేమిటి?

జవాబు: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మన్సాన్‌పల్లి, మల్లాపూర్, కందుకూరులో కుల సంఘాలకు స్థలాలు ఇచ్చి, ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించా. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని రద్దు చేసింది. కుల సంఘాల్లో అన్ని పార్టీల వారు ఉన్నారనే విషయాన్ని మరిచిపోయింది. ఎమ్మెల్యే నిధులతోనైనా ఆత్మగౌరవ భవనాల నిర్మాణం చేసి తీరుతాం.

ప్రశ్న: డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఎప్పుడిస్తారు?

జవాబు: మన్సాన్‌పల్లి, మంఖాల్, సర్దార్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా పంపిణీ చేశాం. మన్సాన్‌పల్లిలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్థానికులకు ఇచ్చాం. మంఖాల్, సర్దార్‌నగర్ విషయంలో కోర్టులో కేసు ఉంది. కోర్టు ఆదేశాల ప్రకారం కలెక్టర్ పంపిణీ చేస్తారు.

ప్రశ్న: మహేశ్వరం, కందుకూరును కొత్త మున్సిపాలిటీలుగా చేయడాన్ని సమర్థిస్తారా?

జవాబు: మహేశ్వరం, కందుకూరు మండలాలు పూర్తిగా గ్రామీణ ప్రాంత వాతావరణంలో ఉన్నాయి. 80 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. రైతులు, రైతు కూలీలు, ఉపాధి కూలీలే ఎక్కువ. మున్సిపాలిటీలు చేయడం ద్వారా ఈ ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు పన్నుల భారం పడుతుంది. ఈ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి.

ప్రశ్న: రావిర్యాల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 300 ఫీట్ల రోడ్ల నిర్మాణం సరైందేనా?

జవాబు: ఇప్పటికే మూడు రోడ్లు నిర్మించాం. శ్రీశైలం హైవే నుంచి ఫార్మాసిటీ వరకు 100 ఫీట్ల రోడ్డు, రావిర్యాల- తిమ్మాపూర్ వరకు, నాగార్జున సాగర్ హైవే నుంచి మీర్ఖాన్‌పేట్ వరకు రోడ్లు ఉండగా కొత్తగా 300 ఫీట్ల రోడ్డు అవసరమే లేదు. రైతులను ఇబ్బందులు పెట్టి రోడ్డు నిర్మాణం చేయొద్దు.

ప్రశ్న: నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ హడావుడిపై ఏం చెబుతారు?

జవాబు: ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన వ్యక్తి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అధికారులు, ప్రజలపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నారు. నియోజకవర్గంపై ఆయనకు ఎలాంటి అవగాహన లేదు. రద్దయిన నిధులు తెస్తే ఆయన మాటలు ప్రజలు నమ్ముతారు.

ప్రశ్న: రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తారు?

జవాబు: వచ్చే నాలుగేళ్లలో ప్రజల పక్షాన ఉంటూ వారి కోసం కొట్లాడుతా. అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం లేవనెత్తుతా. ప్రభుత్వంతో కొట్లాడైనా నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తా. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తా.



షాబాద్‌లో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

షాబాద్: జిల్లాలో గ్రంథాయాల అభివృద్ధికి కృషి చేసి డిజిటలైజేషన్‌కు ప్రాధాన్యత ఇస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో రూ.80లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన భవనాన్ని శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసేందుకు యోచిస్తున్నట్టు తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, వాటిని యువత సద్వినియోగం చేసుకుంటూ ఉద్యోగాలు సాధించాలన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ..ప్రభుత్వం బీసీ, మైనార్టీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తోందని అన్నారు. పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, అధికారులు ప్రతాప్, శ్వేత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చేవెళ్లలో నూతన భవనానికి భూమిపూజ

చేవెళ్ల: ప్రజలకు విజ్ఞానాన్ని అందించేందుకు గ్రంథాలయలు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఖాళీ స్థలంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధునాతన హంగులతో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఐమాక్స్ హెచ్ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన ఫుడ్‌స్టాళ్లను శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. నగరంలో ప్రసిద్ధి గాంచిన పలు బ్రాండెడ్ హోటళ్లు ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి నందీశ్వర్

అదుపు తప్పిన పాఠశాల బస్సు

- ఓ విద్యార్థికి తీవ్ర గాయాలు
- మరికొంతమందికి స్వల్పగాయాలు

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులను తీసుకెళ్తున్న పాఠశాల బస్సు అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది.. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని నేరళ్లచెరువు సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. బాలానగర్ మండలం హేమాజీపూర్ గ్రామానికి చెందిన మల్లేష్, మాధవి దంపతులు. వారికి నందీశ్వర్, ఆకాంక్ష సంతానం. పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో నందీశ్వర్ 7వ తరగతి, ఆకాంక్ష 3వ తరగతి చదువుతున్నారు. ప్రతిరోజు పాఠశాల బస్సులోనే వచ్చి వెళ్తుంటారు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాల ముగిసిన తరువాత సుమారు 35 మంది విద్యార్థులతో బస్సు బూర్గుల మీదుగా హేమాజీపూర్‌కు బయలుదేరింది. నేరళ్లచెరువు గ్రామశివారులోకి రాగానే అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకుపోయింది. బండరాళ్లను తగిలి అక్కడే ఆగిపోయింది. ఈ ప్రమాదంలో నందీశ్వర్ తలకు తీవ్ర గాయమైంది. అటు నుంచి వెళ్తున్న నేరళ్లచెరువు తండాకు చెందిన రాజునాయక్ విద్యార్థి పరిస్థితిని గమనించి చికిత్స నిమిత్తం తన బైక్‌పై ఆస్పత్రికి తరలించాడు. ప్రస్తుతం నందీశ్వర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మిగతా విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విద్యార్థి తండ్రి మల్లేష్ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ విజయకుమార్ తెలిపారు.

ఫోర్జరీ చేసి.. ఐదెకరాలకు ఎసరు

- విదేశాలకు వెళ్లొచ్చే సరికే భూమి మాయం
- నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్
- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

చేవెళ్ల: విదేశాలకు వెళ్లొచ్చేసరికి ఓ వ్యక్తి పేరుపై ఉన్న ఐదు ఎకరాల భూమికి సంబంధించి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితుడి కథనం ప్రకారం.. చేవెళ్ల మండలం అంతారం గ్రామంలోని సర్వే నంబర్ 172లో ఐదెకరాల భూమిని హైదరాబాద్‌కు చెందిన డి.వి.పున్నయ్యశర్మ 2006లో కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఆయన విదేశాలకు (ఆస్ట్రేలియా) వెళ్లారు. ఇటీవల స్వదేశానికి వచ్చిన ఆయన తన భూమి కోసం అంతారం రాగా ఆనవాళ్లు లేవు. రికార్డులో భూమి అమ్మినట్లుగా ఉంది. దీంతో అసలు ఏం జరిగిందని పరిశీలించారు. రామగళ్ల రాజు అనే వ్యక్తి 2019లో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి అప్పటి సబ్ రిజిస్ట్రార్ సాయంతో ఐదు ఎకరాల భూమిని అలంపల్లి మహేందర్‌రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. దీనికి స్థానిక నాయకుడి వద్ద పనిచేసే డ్రైవర్ సహకరించినట్లు తెలుసుకున్నారు. ఈనెల 2న చేవెళ్ల పోలీసులను ఆశ్రయించారు. తన భూమిపై ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి రామగళ్ల రాజు, అలంపల్లి మహేందర్‌రెడ్డి, రాధాకృష్ణారావు, అనంతరాములు కాజేసినట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు కాకపోవటంతో శనివారం మళ్లీ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఈ కేసు విషయమై పోలీసులను వివరణ కోరగా.. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

‘ఫ్యూచర్’కు ప్రత్యేక అథారిటీ

- అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు సర్కారు కసరత్తు
- మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, పోలీసు విభాగాలతో సమన్వయం
- ఫోర్త్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు
- నిధుల వినియోగం, ప్లానింగ్, భూ కేటాయింపులు, నిర్వహణ బాధ్యత దీనిదే..



సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లాకు ఫ్యూచర్ సిటీ మణిహారంగా మారనుంది. బేగరికంచె, మీర్‌ఖాన్‌పేటలలో సుమారు 50 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, సమన్వయం, పర్యవేక్షణ, భద్రత తదితరాల నిర్వహణ కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్), గ్రేటర్ నోయిడా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ తరహాలో అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాధికార సంస్థ కార్యాచరణ, విధివిధానాలు ఉండేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ ప్రత్యేక అథారిటీ అధీనంలో పని చేయడానికి రెవెన్యూ, పట్టణాభివృద్ధి తదితర విభాగాల సిబ్బందిని కేటాయించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

అవాంతరాలు ఎదురుకాకుండా..

ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే 13,973 ఎకరాల భూమిని సేకరించింది. మరో 36 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించనుంది. ఈ సిటీలో పారిశ్రామిక, పర్యాటక, ఆతిథ్య రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఇప్పటికే బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, హెల్త్ సైన్స్ పేరుతో 5 వేల ఎకరాల్లో గ్రీన్ ఫార్మాసిటీకి సీఎం శంకుస్థాపన చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సిటీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ తరహాలో 70 ఎకరాల్లో అత్యాధునిక వాణిజ్య భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మలక్‌పేటలో 150 ఎకరాల్లోని హైదరాబాద్ రేస్ క్లబ్‌ను కూడా ఇక్కడకు తరలించాలని నిర్ణయించింది. ఫోర్త్ సిటీలో బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా, అనుకున్న సమయానికి పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అథారిటీని ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు.

లక్ష్యం ఇలా..

మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జలమండలి, విద్యుత్, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, రోడ్డు రవాణా శాఖ, పబ్లిక్ ఏజెన్సీలతో అభివృద్ధి కార్యకలాపాలను ఎఫ్‌సీడీఏ సమన్వయం చేస్తుంది. ఫోర్త్ సిటీ అభివృద్ధి సంస్థకు ప్రత్యేకంగా కేటాయించిన నిధుల వినియోగం, ఆర్థిక నియంత్రణను పర్యవేక్షిస్తుంది. భవిష్యత్ నగరికి ప్రతిష్టాత్మకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు దేశ, విదేశీ సంస్థలు, పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక పాలసీలు, ప్రోత్సాహకాల రూపకల్పన, అమలు అథారిటీదే బాధ్యత. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌తో నిర్వాసితులైన వారికి పునరావాసం కల్పన, పరిహారం అందజేత వంటి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి సైతం ఫ్యూచర్ సిటీలో స్థానం కల్పించేలా అథారిటీ పని చేయనుంది. ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను రూపొందించడం, టౌన్‌షిప్‌లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భూ కేటాయింపులు తదితరాలను పర్యవేక్షిస్తుంది.

అథారిటీ పరిధిలోకి వచ్చే కొన్ని గ్రామాలు..

నెద్రేపల్లి, హఫీజ్‌పూర్, మజీద్‌పూర్, పొల్కంపల్లి, ఆదిబట్ల, ఎలిమినేడు, దండుమైలారం, ఇబ్రహీంపట్నం ఖల్సా, కొంగరకలాన్, కప్పపహాడ్, ఫిరోజ్‌గూడ, కొంగరఖుర్ద్, రాచలూర్, తిమ్మాయిపల్లి, మాదాపూర్, మంఖాల్, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట.

అభిమానం.. సత్కారం

కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై శనివారం సరూర్‌నగర్ స్టేడియం వేదికగా బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు గదను బహూకరించి, గజమాలతో ఘనంగా సత్కరించారు.



ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు సరికాదు

BEFORE THE HON'BLE DEPUTY REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT:MAHABUBNAGAR

ARBITRATION CLAIM PETITION NO. 218 of 2024

Between:
PAVANASAI CHIT FUND PVT. LTD,
Mahabubnagar Branch, Represented by its Legal Officer S.N.Chenniah. ....DISPUTANT
AND
BURGUPALLY SUJATHA & Others ...OPPONENTS No: 1 to 6.

NOTICE

1. BURGUPALLY SUJATHA W/O: KARNAM RAVI [illegible] AGE: 42 YEARS OCC: VARALAKMI LADIES CORNER AND BEAUTI PARLOUR, R/O: H.NO.2-[illegible], THULASI NAGAR, SAIPUR ROAD, TANDOOR, VIKARABAD.
2. BOINI NARSIMULU S/O BOINI [illegible] AGE: 51 YEARS Occ: SECONDARY GRADE TEACHER, ZPHS MITAPUR, SERILINGAMPALLY, RANGA REDDY, R/O: H.NO.3-[illegible], BASHEERABAD, K.V RANGAREDDY.
3. REDDYCHERLA MURALI MOHAN S/O REDDYCHERLA RANGARAJU AGE: 48 YEARS OCC: SECONDARY GRADE TEACHER, MPPS BAMLANAIK TANDA, INDIRAMMA COLONY YALAL, VIKARABAD R/O: H.NO.2-2-[illegible], THULASINAGAR, TANDUR [illegible], RANGAREDDY.
4. KOTAM SHYAM SUNDAR REDDY S/O: KOTAM MALLA REDDY AGE: 35 YEARS OCC: CONDUCTOR TS RTC DEPOT TANDUR, R/O H.NO.2-80, RASNAM, YELAL, K.V RANGAREDDY.
5. GOPAL S/O BICHAPPA, AGE: 55 YEARS, OCC: SCHOOL ASSISTANT, ZPHS (BOYS) BASHEERABAD, VIKARABAD, R/O: H.NO.2-143, TULASI NAGAR, SAIPOOR, TANDUR, K.V RANGAREDDY.
6. GANDLA YADAIAH S/O GANDLA VENKATAIAH AGE: 45 YEARS, OCC: BUSINESS R/O: H.NO 1-35, [illegible] NAGAR COLONY, PARIGI, RANGAREDDY. ...OPPONENTS No: 1 to 6.

Where as the above Disputant have filed above Arbitration case. Against you one another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the A.P. Chit Fund Rules 2006. The said case stands posted on 28-12-2024 for your appearance. You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS //
Date: 02-12-2024. Counsel for Disputant

Sd/- C.RAJEEV KUMAR, B.Com, LL.B. Advocate
H.NO:5-1-41,Vallabhnagar,
MAHABUBNAGAR. Cell:9440512290


ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్‌: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై సోషల్‌ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాంగ్రెస్‌ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శరత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేపై కొందరు సోషల్‌ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచనతోనే ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్నారు. సోషల్‌ మీడియాను ఆసరాగా చేసుకొని ఉద్దేశపూర్వకంగా, కుట్రతో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు శ్రీనునాయక్‌, నాగి సాయిలు, అనిల్‌కుమార్‌, జాంగారి రవి, నెహ్రూనాయక్‌, శ్రీధర్‌, యాదయ్య, దేవగిరి కృష్ణ, రాజు, శివ తదితరులు ఉన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

చంచల్‌గూడ: ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాదన్నపేట పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల ప్రకారం.. మహ్మద్‌ అహ్మద్‌ (50) సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసై నిత్యం డబ్బుల కోసం ఇంట్లో గొడవ పడేవాడు. ఇటీవల ఉద్యోగం కూడా మానేసి ఇంట్లోనే ఉంటున్నాడు. మద్యానికి డబ్బులు ఇవ్వకపోతే చనిపోతానని బెదిరించేవాడు. ఈ క్రమంలో గత బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకోగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్‌

చాదర్‌ఘాట్‌: రెండ్రోజుల క్రితం అజంపురా చమన్‌ వద్ద గంజాయి మత్తులో పలువురి నడుమ జరిగిన గొడవలో ఒకరు మృతి చెందిన సంఘటనలో నిందితుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన చాదర్‌ఘాట్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌ రాజు వివరాల ప్రకారం.. గంజాయి మత్తులో ఇరువురు ఘర్షణ పడి అకిల్‌ (24)ను బండరాయితో హత్య చేసిన ముస్తాఫా (34)ను శనివారం రిమాండ్‌కు తరలించామన్నారు.

నూనె గింజల సాగుతో లాభాలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్‌ ప్రాజెక్ట్‌ మేనేజర్‌ రత్నాకర్‌

- తిర్మలాపూర్‌లో కుసుమ పంటను పరిశీలించిన ఒడిశా రైతుల బృందం
- సాగు విధానాలపై అధ్యయనం



క్షేత్రస్థాయి పర్యటనలో ఒడిశా రైతుల బృందం

షాబాద్‌: నూనె గింజల సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించేలా సూచనలు, సలహాలు ఇస్తున్నామని సేవా స్ఫూర్తి ఫౌండేషన్‌ ప్రాజెక్ట్‌ మేనేజర్‌ రత్నాకర్‌, టెక్నీషియన్‌ నందీశ్వర్‌ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తిర్మలాపూర్‌ గ్రామంలో భారతీయ నూనె గింజల సంస్థ సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో సుగుణమాల రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వారా రైతులు సాగు చేస్తున్న తెల్ల కుసుమ పంటను ఒడిశా రైతు బృందం సందర్శించింది. పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో తెల్ల కుసుమ పంటను క్షేత్రస్థాయిలో ఒడిశా రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒడిశాలో నూనె గింజల సాగు మెరుగు పరచడానికి ఆధునిక విధానాలపై రైతు శిక్షణ అనే అంశంపై భారతీయ నూనె గింజల సంస్థ(రాజేంద్రనగర్‌)కు వచ్చామన్నారు. సుగుణమాల రైతు ఉత్పత్తి దారుల సంఘం చేస్తున్న కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. తిర్మలాపూర్‌ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న బ్రొకోలి, క్యారెట్‌, వివిధ రకాల కూరగాయ పంటల సాగు తీరును రైతుల ద్వారా తెలుసుకున్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి రోహన్‌, బిస్వాబాస్‌ కర్మి, బ్లాక్‌ కో–ఆర్డినేటర్‌, రైతు సంఘం అధ్యక్షుడు లింగం, రైతులు మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్‌

Education

■ ఆంధ్ర యూనివర్శిటీ, జెయిన్‌ యూనివర్శిటీ నిర్వహిస్తున్న Online & Distance కోర్సులలో చేరండి. BA, B.Com, BBA, BCA, MA, M.Com, MBA, MCA కోర్సులలో అడ్మిషన్స్‌ జరుగుతున్నవి ఈకోర్సులకు ఆన్‌లైన్‌ విధానంలో పరీక్షలు నిర్వహించబడతాయి. పూర్తి వివరాలకు. ఫోన్‌: 6301683370 [SCA24000575]

■ ANDHRA UNIVERSITY, VIGNAN & K L UNIVERSITYS Offers Online & Distance Courses, BA, B.COM, BBA, BCA, MA, M.COM, MBA, MCA, ONLINE EXAMS 9885566683. [HA-1171]

■ Wisdom College For Creativity Admissions open for Fashion Design, Graphic Design and Interior Design Contact: 9063653399, 9100886666 Address: 213, 2nd Floor, Manjeera Majestic Commercial, KPHB [SCA24000684]

Real Estate

■ Invest Rs.36L in commercial property & get Rs.30k-36k per month upto 20+yrs 9966235327 [SCA24000735]

BUILDING & CONSTRUCTION

■ 100% వాస్తు, క్వాలిటీ మెటీరియల్స్‌తో తక్కువ Sft రేట్లలో, ఇంజినీర్ల పర్యవేక్షణలో తక్కువ సమయంలో ఇల్లు కట్టి ఇవ్వబడును. ఫోన్‌: 8333030667 [SCA24000683]

FLAT FOR SALE

■ మాసబ్‌ ట్యాంక్‌, సరోజినీదేవికంటి ఆసుపత్రి దగ్గర కొత్త కన్‌స్ట్రక్షన్‌, గృహ ప్రవేశానికి ఉన్న 2BHK ఫ్లాట్స్‌ అమ్మబడును లోన్‌ వస్తుంది. ఫోన్‌: 8919836685 [SCA24000776]

■ ఘట్కేసర్‌ మండలం, చౌదరి గూడ, గేటెడ్‌ కమ్యూనిటీలో పడమర 1080 చ.అ॥ల ఫ్లాట్‌ కేవలం 34 లక్షలకే బ్యాంక్‌ ద్వారా వేలం. 3 ఏళ్ళ క్రితం కట్టింది కార్‌ పార్కింగ్‌. 8331012107, 9440201771 [HA-20018]

■ రాజేంద్రనగర్‌, టాటా వారి గేటెడ్‌ కమ్యూనిటీ ప్రావిడెంట్‌ నందు 980చ.అ.ల కార్‌ పార్కింగ్‌తో 2BHK ఫ్లాట్‌ కేవలం 42లక్షలకే బ్యాంక్‌ ద్వారా వేలం. ఫోన్‌: 8331012107, 9440201771 [HA-20018]

■ 34th floor, 3BHK, 1746 Sq.ft, Prestige High Fields, Financial District, 2.1cr, immediate sale. Contact OWNER directly 7660951982 [H-99203]

■ Achyutha Reddy Margh, Vidya Nagar, 2BHK, 1100Sft, E/F, 1st Floor, With Car Parking. Ph: 9394880188 & 9618977242 [H-99150]

■ 2 BHK Flat, North Facing, 1024 Sq.ft., 2nd Floor. Located on a 60ft Wide Road. Near Sundaraya Park, Baghlingampally. Covered Car Parking included. Contact: 9849906433 [HA-14792]

FOR SALE

■ Property for sale at Khairatabad Main Road, 36 Sq.Y 332 SFT, Monthly Rental income 45K, @ 48 Lakhs. Loan avail. Ph:74169 43555, 9052864074 [SCA24000784]

HOUSE FOR SALE

■ సంగారెడ్డి టౌన్‌ విద్యానగర్‌లో మూడంతస్తుల భవనం (222చ.అ)మరియు దీనికి అనుకొని 116.27 చ.గ ఖాళీ స్థలం ప్రహరీతో కలిపి బ్యాంక్‌ వేలం ద్వారా అమ్మకం. 7386623733, 9440201771 [HA-20018]

FLAT FOR SALE
- 2BHK, 936 Sq.ft,
- 43.5 sq.yards UDS,
- Car Parking, North Face
- Flat No: 302,
- Simhadri Tower's At Madhavi Nagar, KPHB
- Two sides 30' Roads

Ph: 9666391787
Timings: 10Am to 7:00p.m.

■ ఖమ్మం శ్రీనగర్‌ కాలనీలో 90 చ.గ.లు, 1250 చ.అ.లతో, పడమట ముఖంలో నిర్మించిన రెండంతస్తుల భవనం కేవలం 42 లక్షలకే బ్యాంక్‌ ద్వారా వేలం. 8331012107, 9440201771 [HA-20018]

■ Commercial New Building 30000 Sft @ Y-Junction, KUKATPALLY, Hyd, TG With MNC TENANT Rent 15 Lakhs Ph : 7675975236 [SCA24000763]

■ House for sale G+3 North, South roads 160 sqyds Rental 1 Lakh, Rate 2cr, 2km from Highway Kukatpally. Ph: 9440061631 [HA-33319]

■ Alwal 244/ Sqyds @ 82 Lakhs Only. 2BHK Independent Old House with Car Parking, E/F, 30'ft Roads, Well Developed Colony. Ph: 7331183679 / 7893597609 [HA-99231]

LEASE / RENT

■ Industrial Building for Rent (non Pharma) Aleap industrial area pragathi Nagar 1st floor 3000sft with 25 Hp Power Contact: 9949867111 [HA-2430]

PLOT FOR SALE

■ ఖమ్మం Mustafa నగర్‌లో బాగా అభివృద్ధి చెందిన కాలనీలో 183.33 చ.గ.ల ఖాళీ ఉత్తరం ముఖం వైపు ఉన్న ప్లాటు కేవలం 25లక్షలకే బ్యాంక్‌ ద్వారా వేలం. ఫోన్‌: 7386623173, 9440201771 [HA-20018]

■ ఫెయిర్‌వే వెంచర్‌ జనగామ సూర్యాపేట హైవేలో 150 గజాలు 2.50 లక్షల ప్లాట్‌ ఆఫర్‌లో 2.25 లక్షలకే 5+1 ఫ్రీ. 6301270799 [SCA24000787]

■ మేడిపల్లిలో సంపూర్ణ హోటల్‌ వెనకాల వరంగల్‌ హైవేకి 2వ బిట్‌గా – 2 ప్లాట్లు – 158, 168 Sq.Yds. అమ్మబడును. సంప్ర॥ 9010719333 [SCA24000788]

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్లకు అతీ సమీపంలో ఫామ్‌ల్యాండ్స్‌ చ.గ. 3999/-కే సేల్స్‌ ఎగ్జిక్యూటివ్స్‌ టీం లీడర్స్‌, టెలికాలర్స్‌ జీతం: + inc. 9133086789 [SCA24000772]

■ మన ఊరు రెసిడెన్షియల్‌ ప్లాట్లు DTCP & RERA అప్రూవ్‌ లేఅవుట్‌ వెంచర్‌ నందు అన్ని డెవలప్‌మెంట్స్‌తో నారాయణఖేడ్‌ నందు చ॥గ॥ 4,500కు అఫర్‌ రేట్‌లో అమ్మబడును. ఫోన్‌: 7032715283 [HA-897]

■ కేవలం గజం Rs.6,999/- మాత్రమే, DTCP లేఔట్‌ @ షాద్‌నగర్‌, రంగారెడ్డి గూడ, బెంగళూర్‌ హైవే & గజం Rs. 23,000/- HMDA లేఔట్‌ @ రుద్రారం, ముంబై హైవే సంప్ర: 7981301969 [H-783651]

■ BB నగర్‌ టోల్‌ ప్లాజా, స్వర్ణగిరి టెంపుల్‌ దగ్గర, హైవే నుండి 1.5 km దూరంలో 10 గుంటలు 20 గుంటలు, ఫార్మ్‌ ల్యాండ్స్‌, గజం కేవలం 4500/– మాత్రమే. Ph: 8977201511 [HA-14791]

■ Premium Farm House Plots @ Narayankhed, 1/4, 1/2 & 1 Acre. Developed with Mahoganywood & Fruit Plantations, 100% Secure Land, Direct Owner. 9493845335, 9494902365 [SCA24000789]

■ Ghatkesar W/F 240 sq yards HMDA plot sale @ 17K per yard. 2km from warangal highway. Call : 9701238501, 9000063500 [HA-2015]

■ GHMC Open VILLA PLOTS for SALE in CITY LIMITS with BANK Loans near LB Nagar. Call: 9491400123 [HA-99094]

PLOT FOR SALE
VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY
Adjacent 1 Acre Vinayak park
150 Sq. YARD'S, 30x45 FEET
EAST & WEST Facing Roads
Ph: 96663 91787
TIMINGS: 10am to 7pm only

■ Plot For Sale @ Hayathnagar 2 minutes From Bus Stand 390 sqyds Per Sqyd 37,000/- Only 9393000323 [SCA24000767]

■ SAWERA TOWNSHIPS Pvt ltd. Open Plots, Nr. SHAMSHABAD, 5,500/-, to. 9,000/- & 17,000/- per yd, 1 K.m from ORR, Nr. Vardhaman Eng. Coll & Amazon company. Ph - 9618106655 [HA-2383]

TO-LET

■ 2BHK 950 SFT 1st Floor Venkata Sai colony Jillelguda Bore& MunEcipal water Opp Venkateshwara Swamy Temple 9490956857,7569057178 [SCA24000766]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్‌, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్‌ ధరకు కొనబడును. ఫోన్‌:9100329739 [800520]

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌/ఫుల్‌ టైమ్‌ పనిచేయుటకు రిటైర్డ్‌ ఎంప్లాయిస్‌ / హౌస్‌ wifes / pvt. ఎంప్లాయిస్‌ కావలెను. Q: 10th క్లాస్‌. 8074680699 [SCA24000755]

■ సింగిల్‌/రీసెంట్‌ డాక్యుమెంట్‌, కన్‌స్ట్రక్షన్‌, హోమ్‌, మోర్టిగేజ్‌, టేక్‌ ఓవ ర్‌ లోన్స్‌ 40 Sqyds to 150 Sqyds వరకు without Plan & ఎడ్యుకేషన్‌, ఓల్డ్‌ కార్స్‌, బిజినెస్‌ లోన్స్‌ ఇప్పించబడును. 7396226332 [H-783079]

■ I need good investors for my well running dairy farm last 16 years monthly guarantee income paying interested pls call 9866549820.hyd. [HA-33432]

■ Commitment Available Long & Short term 1 Lakh to 1 Crore chits. For immediate lifting vacant chits Available. Ph: 9494813069 [HA-3765]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, GUNDU JANGAIAH, R/o. H.No: 1-20, HIMAYATHNAGAR, MOINABAD, HYD-75, HAVE CHANGED MY NAME AS GUNDU JANGAIAH MUDIRAJ [SCA24000770]

■ I, GUNDU RADHA, W/o. Gundu Jangaiah Mudiraj, R/o. H.No:1-20, Himayathnagar, Moinabad, hyd-75, have changed my name as GUNDU RADHA MUDIRAJ [SCA24000769]

■ I, Kaveri Das D/o Niranjan Chandra Das R/o 204, Muppa Aaradhya, Manikonda, Rangareddy Dist, Telangana 500089, Changed my name from Kaveri Das Khanna to Kaveri Das vide affidavit dated 7/12/2024 Sworn before notary P Devadas, Hyderabad [HA-49683]



■ I, Madura Vijaya Shantha Kumari D/o. Balaji, R/o H.No. 17-40/1/1, Ground Floor, Kamala Nagar, Medipally, Medchal Malkajgiri Dist. I have Changed My Name As Vijaya Shantha Kumari to Madura Vijaya Shantha kumari. For all future purpose. [SCA24000777]

■ I, MAHENDER CH, S/o SAMBAIAH CH, R/o. Flat No.201. Omega Heights, Road No.5, Krushi Nagar, Miyapur, Serilingampally Mandal, Rangareddy Dist, TS-500049, My Name was mentioned as "MAHENDER CH" in all my Educational and Address Proof Documents, and legally my name was "MAHENDER REDDY SANDHI". I have Changed My Name From MAHENDER CH to MAHENDER REDDY SANDHI" for All Future Record Purposes. [HA-974]

OLD AGE HOME

■ ప్రశాంతమైన వాతావరణం మంచి భోజనం మీకు అందరూ ఉన్నారు అన్న ఆనందం. ఆయాలు, వార్డ్‌ బాయ్స్‌ ఇంటి వద్దకే పంపించబడును. Ph: 8919389586, 9246241153 [HA-962]

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్‌, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్‌ సర్వీసెస్‌. ఉప్పల్‌ & ECIL-శీసర రోడ్‌, చీర్యాల్‌ 'x' రోడ్‌, భోజన వసతితో. ఫోన్‌: 7981467036, 9391039990, 8074327715 [H-783362]

Wanted

■ లేడీ టెలికాలర్స్‌ DTP డాటా ఎంట్రీ, కలెక్షన్స్‌, ఆ-బాయ్స్‌, న్యూస్‌ యాంకర్స్‌, డ్రైవర్స్‌, సూ॥వైజర్స్‌, MBA, PG, B.Tech, జీ॥ 10-18K ఫ్రీ హాస్టల్‌. 7780468727 [SCA24000790]

■ కొత్తపేట DSNRలో ఇండియన్‌ వీవ్స్‌ టెక్స్‌ టైల్స్‌ షోరూంకి సేల్స్‌ పర్సన్స్‌ కావలెను. జీతం, సేల్స్‌ కమీషన్‌ ఇవ్వబడును. ఫోన్‌: 9440113497 [SCA24000785]

■ ప్రముఖ కం॥లో వర్క్‌చేసే స్త్రీ/పు కావలెను Qly: గ్రాడ్యుయేట్స్‌, జీతం: 30k-40k (ఇంగ్లీష్‌, హిందీ Must) Send Resume to 9959306800 [SCA24000774]

■ వంట, ఇంటిపని, పిల్లలను పేషెంట్స్‌ని చూసుకోవటానికి కేర్‌ టేకర్స్‌ పంపబడును. 6309807798, 9121099519 స్త్రీ/పు వర్కర్స్‌ కావలెను. [SCA24000773]

■ టిఫిన్‌ సెంటర్‌లో సా.4pm-10pm టైంలో చపాతీ పరోటామాస్టర్‌ కావలెను opp ఉషాముళ్ళపూడి హాస్పిటల్‌, రామారంరోడ్‌, షాపూర్‌, Ph: 9154415551 [SCA24000775]

■ పనివారు కావలెను Hyd, బెంగళూరులో ఉండి ఇంటి, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ఫోన్‌: 9391912949/ 04040123376 [SCA24000603]

■ క్లాత్స్‌ షాపులో పనిచేయుటకు లేడీస్‌/జెంట్స్‌ కావలెను. ఏజ్‌ : 18–30 సం॥. టైం : 10am-8pm సండే సెలవు. పాస్‌ బజార్‌, సికింద్రాబాద్‌. ఫోన్‌ : 040-66142179 [SCA24000740]

■ 30-60yrs, R/E రంగంలో భారత దేశంలోనే ప్రథమస్థానంలో గల పెద్ద సంస్థలో మేనేజర్స్‌ కావలెను. నె॥ 2Lac, GV రెడ్డి. Ph: 9491337309 [SCA24000727]

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్‌/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్‌. జీ: 18K. Ph: 9160900024, 9640400073 [SCA24000764]

■ Nest Infra డెవలపర్స్‌కు మార్కెటింగ్‌ చేయుటకు ఏజెంట్స్‌ కావలెను. Age: 18-35, జీ: 15K & కమీషన్‌, హబ్సిగూడ, Hyd. 7672099306 [SCA24000761]

■ ప్రముఖ కంపెనీలో వర్క్‌ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్‌ వాట్సప్‌ చేయగలరు. వర్క్‌ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253938]

■ కూకట్‌పల్లి మరియు ఆల్విన్‌ చౌరస్తాలో గల మా సంస్థ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు 15 మంది స్త్రీ అభ్యర్థులు కావలెను. అర్హత: తెలుగు మాట్లాడటం వారయటం వస్తే చాలు జీతం: 15,000/- వర్కటైమ్‌: 9am–6.15pm. 8897750540 [G-782886]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్‌వైజర్స్‌, నర్సులు, కాంపౌండర్స్‌, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-14790]

■ రామకృష్ణ ఓల్డేజ్‌ హోం (హైదరాబాద్‌ బ్రాంచ్‌) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్‌ కొరకు M/F వర్కర్స్‌, భో+ వసతి +జీతం: 16-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్‌. ✆ 91332 71122, 95534 61177 [B-1172531]

■ శ్రీనివాస గ్రూపు, (నాగోల్‌, హైదరాబాద్‌) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్‌ కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం. వయస్సు గల M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్‌ ✆ 99636 91122, 92814 65315 [B-1172528]

■ Apex Globle Services Req Female Telecallers & Receptionists, Languages: Telugu, Hindi, English Must. Salary: 15K-20K. Near Nagole Metro Station. Ph: 7095364280, 7780458441 [SCA24000780]

■ WANTED Asst. Editor / Graphic Designer with 3-5 Yrs experience in Editing & Graphics Designing for an Editorial Magazine. Call: 7670999841, hrnaturo.hyd75@yahoo.co [SCA24000778]

■ Require Jewellery Salesmen & Sales Assistant for High-End Retail Jewellery Store at Jubileehills, Hyderabad. Excellent Pay. Male Candidates Only. Call Mr. Agarwal on: 9000703311, 9100112221 [HA-14787]

■ Wanted Nurse full time for old female patient. Food and accommodation provided. Call 8074653898 [HA-99213]

■ Experienced Hair Dressers / Beauticians (Male / Female) for Eevlas Salon at Aziz Nagar Gate, Chilkur Road, Opp to VJIT ✆ 95522 75555 / 94592 45678 [B-4894]

■ Wanted Computer Technician, who know windows Installation, Computer Repair, sly 15k To 30k Delivery Boy. sly 15kTo 20k @ ECIL. Ph: 8006580065 [HA-99160]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్‌
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్‌ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు, ప్రతి అదనపు లైనుకు రూ. 540/-)
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్‌	9912348016	రాజేంద్రనగర్‌	9010202372
ఎల్‌.బి.నగర్‌	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్‌	9951602997
సికింద్రాబాద్‌	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్‌	9705144457	చందానగర్‌	9912225453
అమీర్‌పేట్‌	9505507563	ఉప్పల్‌	7095250115

జోన్‌ సెంటర్స్‌

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్‌, రోడ్‌ నెం. 1, బంజారాహిల్స్‌, హైదరాబాద్‌ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

ఎమ్మెల్సీని కలిసిన భారత్‌ జాగృతి నాయకుడు


ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎండీ ముస్తఫా

షాద్‌నగర్‌రూరల్‌: నిజామాబాద్‌ ఎమ్మెల్సీ, భారత్‌ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆమె స్వగృహంలో జాగృతి నియోజకవర్గ సీనియర్‌ నాయకుడు ఎండీ.ముస్తఫా శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత్‌ జాగృతి కండువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజులలో భారత జాగృతి అవలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జాగృతి సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు. జాగృతి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుపై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచనలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నాణ్యమైన మందులు, భోజనాన్ని అందిస్తున్నారా అనే విషయాలను తెలుకొని సమస్యలపై పోరాడాలని చెప్పారన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో నాయకులు బాలాజీ ఉదయ్‌, గూడెం చెన్నయ్య, బాబురాజ్‌నాయక్‌, రవీందర్‌గౌడ్‌ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


ఘటనాస్థలిలో లచ్చయ్య మృతదేహం

ఇబ్రహీంపట్నం: బైక్‌ డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని కొహెడ క్రాస్‌ రోడ్డు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల లచ్చయ్య(60) కూలీ పని చేసి జీవనం సాగిస్తూ తుర్కయంజాల్‌లో నివాసముంటున్నాడు. స్నేహితుడైన కుమార్‌తో కలిసి వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై మంగల్‌పల్లికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో కొహెడా క్రాస్‌ రోడ్డు వద్ద వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో వెనకాల కూర్చున్న లచ్చయ్య కింద పడి తలకు బలమైన గాయమైంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బైక్‌ నడుపుతున్న కుమార్‌కు సైతం స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు పెద్ద ఎత్తున గుమిగూడారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం

అత్తాపూర్‌: పనికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన అత్తాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హసన్‌నగర్‌ ఇంద్రానగర్‌కు చెందిన జాఫర్‌ఖాన్‌ (38) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం పనికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఆ తరువాత ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద జాఫర్‌ఖాన్‌ ఆచూకీ కోసం ప్రయత్నించిన ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది. అత్తాపూర్‌ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో సంఘటనలో...

ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ మహిళ వెళ్లిపోయిన సంఘటన అత్తాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అత్తాపూర్‌ డివిజన్‌ సిక్‌చానీ ప్రాంతానికి చెందిన సురేందర్‌సింగ్‌ కుమార్తె మన్‌మీత్‌ కౌర్‌ (24)కు 2021 సంవత్సరంలో వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత రెండు సంవత్సరాలుగా మన్‌మీత్‌ కౌర్‌ సిక్‌చానీలోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ నెల 5వ తేదీన ఇంట్లో అందరు పడుకున్న సమయంలో ఉదయం 6 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేసిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఈ మేరకు అత్తాపూర్‌ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్‌ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి

నాగోలు: ఆర్టీసీ క్రాస్‌ రోడ్స్‌లో సంధ్య థియేటర్‌ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రూ. కోటి నష్ట పరిహారం ఇవ్వాలని విద్యార్థుల రాజకీయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇజ్జగిరి కమలాకర్‌ డిమాండ్‌ చేశారు. శనివారం నాగోలు సాయినగర్‌ అల్కాపురి చౌరస్తాలో సీఎం రేవంత్‌ రెడ్డి, హీరో అల్లు అర్జున్‌ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కమలాకర్‌ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేవతి మృతి చెందిందని మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్‌ గోకికర్‌, నందల అనిల్‌ కుమార్‌, మహేష్‌ భాగవతుల, యెచ్చు అనిల్‌ కుమార్‌, పాక నవీన్‌ బాబు, అనికేత్‌ కోషిగా, ఎడ్ల నరేష్‌, రషీద్‌ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

మంత్రి సీతక్క

చాదర్‌ఘాట్‌: దివ్యాంగుల పింఛన్ల పెంపు, ఇతర సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. మలక్‌పేట బధిరుల ఆశ్రమ పాఠశాల, మూసాబ్‌ట్యాంక్‌లోని అంధుల పాఠశాల, సరూర్‌నగర్‌లోని దివ్యాంగుల పాఠశాలలో కార్పొరేషన్‌ చైర్మన్‌ ముత్తినేని వీరయ్యతో కలిసి శనివారం ఆమె దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మూగ చెవిటి విద్యార్థులకు కేవలం పదో తరగతి వరకు ప్రత్యేక పాఠశాలలు ఉన్నాయని త్వరలో ఇంటర్‌ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వికలాంగులకు పింఛన్లు నేరుగా వారి బ్యాంక్‌ ఖాతాలో వేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్‌, వికలాంగుల శాఖ డైరెక్టర్‌ శైలజ పాల్గొన్నారు.


విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న మంత్రి సీతక్క